హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  – పిల్లల వయస్సు
  – బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  – క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  – ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  – యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. ఆకాను పాపము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 3

## అధ్యాయము 1: Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము

ఈ భాగము దాదాపు ఆరు వందల సంవత్సరముల కాలాన్ని గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమైన కనాను లో ప్రవేశించిన క్రీస్తు పూర్వము 1400 నుండి సమూయేలు న్యాయాధిపతిగా నియమించబడిన క్రీ.పూ. 1100 వరకు ఈ పాఠాలలో వివరించబడింది.

మొదటి భాగములో యెహోషువ కనాను దేశమును స్వాధీనం చేసుకున్న విషయాలు వ్రాయబడ్డాయి. యెహోషువ ఐగుప్తు చెరలో జన్మించాడు. మోషేకు పరిచారకుడుగా శిక్షణ పొందాడు. ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమికి నడిపిస్తున్న మోషేకు వారసుడిగా దేవుడు యెహోషువను నియమించాడు.

యెహోషువ క్రీస్తుకు మాదిరిగా ఉన్నాడు. గ్రీకు భాషలో యేసు అనే పేరుకు రక్షకుడు అని అర్థము. యెహోషువ అనే పేరుకు కూడా అదే అర్థం ఉంది. యెహోషువ ప్రభువును కుటుంబంతో కలిసి సేవించాలని నిర్ణయించుకున్నాడు. చివరి వరకు ప్రభువు పట్ల విశ్వాసము, నమ్మకము, ధైర్యంతో జీవించాడు. విశ్వాసముతో కనాను దేశమును జయించి దేవుని ప్రజలను వాగ్దాన భూమికి నడిపించాడు. రాహాబు కిటికీ ద్వారమునకు కట్టిన ఎర్రని దారము ఆమెను ఆమె కుటుంబాన్ని రక్షించినట్లు యేసు ప్రభువు రక్తము మానవజాతిని వారి పాపములనుండి రక్షించగలదు . యెహోషువ చనిపోవడానికి ముందు ప్రభువును వెంబడించకపోతే కలిగే పరిణామాలు గురించి వారికి వివరించాడు.

దాదాపు 350 సంవత్సరముల పాటు నడిపించిన న్యాయాధిపతులను గురించి తరువాత భాగములో వ్రాయబడింది. న్యాయాధిపతి అంటే విమోచించు వాడు లేదా రక్షించువాడు అని అర్థము. న్యాయాధిపతులు తమ ప్రజలను రక్షించే వారు గనుక క్రీస్తుకు గుర్తుగా ఉన్నారు. సమూయేలు ఇశ్రాయేలీయుల చివరి న్యాయాధిపతి. సమూయేలు ఇశ్రాయేలీయులకు యాజకుడు,ప్రవక్తగా కూడా ఉన్నాడు.

యెహోషువ, మిగిలిన నాయకులు మరణించిన తర్వాత ఇశ్రాయేలీయులు దేవుని విషయములలో వెనుకబడి పోవడం మొదలైంది. వారు తమకు ఇష్టం వచ్చినట్లు జీవించటం మొదలు పెట్టారు అని బైబిల్ గ్రంథం చెబుతుంది. వారు ప్రభువును నిర్లక్ష్య పెట్టి, తాము నివసించే ప్రాంతపు జనుల దేవతలను ఆరాధించటం మొదలు పెట్టారు.ప్రభువు వారి చర్యల వలన కోపముతో నిండినవాడై శత్రువులు వారి మీదికి వచ్చునట్లు చేసాడు. వారి శ్రమలలో, కష్టాలలో దుఃఖముతో మొర పెట్టినప్పుడు వారిని రక్షించడానికి దేవుడు న్యాయాధిపతులను పంపించేవాడు. ఆ సమయములో వారు కొన్ని రోజులు దేవునికి ఇష్టమైన వారుగా జీవించేవారు గాని తిరిగి దేవునికి దూరమైపోయేవారు. వారు పాపముతో జీవిస్తున్నప్పటికి, దేవుడు వారిని ఎంతో దయతో కాపాడాడు.

సమూయేలు న్యాయాధిపతిగా ఉన్నప్పుడు తమను పరి పాలించడానికి ఒక రాజు కావాలి అని ఇశ్రాయేలీయులు అడిగారు. అది దేవుని దృష్టికి ఇష్టముగా లేనప్పటికి, వారి కోరికను తీర్చాడు .

ఈ పాఠాలు మనకు ఎన్నో దేవుని ఆజ్ఞలను వివరిస్తాయి. 2,4,9,10 పాఠాలలో దేవుడు ఎటువంటివాడు. అనే విషయాన్ని చూడవచ్చు. ఆయన ఎంత శక్తి మంతుడు అని గ్రహించవచ్చు. దేవుడు ఎంతో దయ కలిగి న్యాయాధిపతుల ద్వారా ఇశ్రాయేలీయులను కాపాడటం 3.4,8-12 పాఠాలలో చూడవచ్చు. ప్రభువు ఎంతో దయను, శక్తిని వారికి కనపరచినప్పటికీ మానవ హృద యాలు ఎంతో తిరుగుబాటు స్వభావంతో నిండి ఉంటాయి అనే విషయాన్ని గమనించవచ్చు. మానవ హృదయం లోని చెడుతనము తుడిచివేయడానికి దేవునికి రక్షకుని పంపించడం ఒకటే మార్గం.

ప్రభువైన యేసుని మనము రక్షకునిగా అంగీకరించినప్పుడు, ఆయన మన హృదయలలో ఉండి పాపము చేయకుండా మనలను ఆపగలడు .

మనము ఈ సత్యాలను ధ్యానించి విశ్వసించి పిల్లలకు బోధించినప్పుడు వారి హృదయాలను దేవుడు తప్పక మారుస్తా-డు. దేవుడు యెహోషువ తో- నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము దిగులు పడకుము జడియకుము నీవు నడుచు మార్గమంతటిలో నీ ప్రభువు నీకు తోడై యుండును అని ధైర్యపరిచాడు యెహోషువ 1:9.

# అధ్యాయము 2:   ఆకాను పాపము

## యెహోషువ 6:17-19 మరియు 7వ అధ్యాయము

**ఉద్దేశము**: దొంగిలించుట పాపము అని చూపించుట. దేవుని కన్నులకు మరుగైనది ఏదియు లేదు. మానవులు ఆయన ఆజ్ఞలను అతిక్రమించి నప్పుడు దేవుడు కోపగించుకుంటాడు అని బోధించుట.

**ముఖ్యాంశము**: మీ తల్లిదండ్రులకు మీరు ఎప్పుడైనా అవిధేయత చూపించారా? వారి మాట విననప్పుడు మీ తల్లి-దండ్రులకు మీపై కోపము వచ్చిందా? వారికి చెప్పకుండా బయటకు వెళ్లి స్నేహితులతో ఎక్కువసేపు ఆడుకోవద్దు అని చెప్పి ఉండవచ్చు, కానీ మీరు వారి మాటలను పట్టించుకోకుండా, చెప్పకుండానే బయటకు వెళ్లి ఆడుకుని వస్తే వారికి తప్పకుండా కోపం వస్తుంది. మిమ్మల్ని కోప్పడి, అలాగే చేస్తూ ఉంటే కొట్టవచ్చు కూడా!

ఈరోజు దేవుని ఆజ్ఞను పాటించకుండా అవిధేయత చూపిన వ్యక్తిపై దేవుడు కోపగించి ఏ విధముగా శిక్షించాడో చూ-ద్దాము.

**గతవారము**: యెరికో గోడలు, ప్రాకారము ఏ విధముగా కూలిపోయినది గతవారం చూశాము. ఆరు రోజుల పాటు ఇశ్రాయేలీయులు యెరికో ప్రాకారము చుట్టూ ఎన్నిసార్లు తిరిగారు? రోజుకు ఒక్కసారి మాత్రమే. ఏడవ దినమున ఎన్నిమార్లు తిరిగారు? ఏడు సార్లు. జనులు బిగ్గరగా కేకలు వేసినప్పుడు ఏమి జరిగింది? యెరికో గోడలు కూలిపో-యాయి. ఎవరి ఇల్లు పడిపోకుండా అలాగే నిలిచి ఉంది? రాహాబు ఇల్లు కూలి పోలేదు. రాహాబు తన ఇంటి కిటికీ కి ఏమి కట్టింది? రాహాబును ఆమె ఇంటి వారినందరిని ఆ ఇంటిలో నుండి తీసుకుని వచ్చి పాళెములో గుడారముల దగ్గరకు తీసుకుని వెళ్ళమని యెహోషువ వేగుల వారికి చెప్పాడు

యెరికో పట్టణములో రాహాబు కుటుంబము మాత్రమే ఎందుకు రక్షించబడింది? రాహాబు నిజమైన, జీవము గలిగిన దేవుని విశ్వసించింది. ప్రభువు యెరికో పట్టణమును నాశనము చేసినప్పుడు తనను తన కుటుంబమును ఆయన తప్పకుండా కాపాడుతాడు అని నమ్మింది(హెబ్రీ11 :31). ఇశ్రాయేలీయులు యెరికో పట్టణముతో పాటు అందులో ఉన్న సమస్తమును అగ్నితో కాల్చి వేశారు.

**దేవుని ఆజ్ఞలు**: యెరికో పట్టణము పై ప్రభువు ఇశ్రాయేలీయులకు గొప్ప విజయాన్ని కలుగ జేశాడు. యెరికో పట్ట-ణముతో పాటు కనాను దేశమంతటిని స్వాస్థ్యముగా ఇశ్రాయేలీయులకు ఇవ్వడానికి దేవుడు వారిని సిద్ధం చేస్తున్నాడు. యెరికో పట్టణము పై యుద్ధమునకు వెళ్ళుటకు ముందు దేవుడు యెహోషువకు, ఇశ్రాయేలీయులందరికి కొన్ని ము-ఖ్యమైన ఆజ్ఞ లు వివరించాడు. వారు యెరికో పట్టణమును ఆక్రమించుకున్న తరువాత అందులో ఏమీ మిగలకుండా సమస్తము నాశనము చేయాలి అని చెప్పాడు. ఆ పట్టణములోని సమస్తము శపించబడినది గనుక ఎవరు కొంచె-మైనను, దేనినైనను తీసుకొనరాదు అని ఆజ్ఞాపించాడు. తమ కన్నులకు అందముగా కనిపించిన దానిని ఎవరైనా తీసుకొనిన ఎడల వారు తమతో పాటు ఇశ్రాయేలీయులకందరికి శాపము, బాధ కలుగజేస్తారు అని హెచ్చరించాడు. వెండి, బంగారు, ఇత్తడి పాత్రలు, ఇనుప పాత్రలను తీసుకుని వాటిని ప్రభువుకు ప్రతిష్టించి ప్రభువు ధనాగారములో ఉంచవలెను అని చెప్పాడు. దేవుడు ఇశ్రాయేలీయులలో ప్రతి ఒక్కరు వినులాగున ఎంతో స్పష్టంగా తన ఆజ్ఞలను వివరించాడు.

**ఆకాను అవిధేయత చూపించుట**: దేవుని ఆజ్ఞలను ఇశ్రాయేలీయులలో నుండి ఒక వ్యక్తి అతిక్రమించాడు. అతని పేరు ఆకాను. యెరికో పట్టణమును దానిలోనున్న సమస్తమును నాశనము చేయుమని యెహోషువ ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించుట ఆకాను కూడా విన్నాడు. అది దేవుని ఆజ్ఞ అని కూడా ఆకానుకు తెలుసు. కాని ఆకాను యెరికో పట్ట-ణములో ప్రవేశించినప్పుడు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిన వస్తువులను చూసాడు. ఒక మంచి ఖరీదైన షీనారు పై వస్త్రమును, రెండు వందల తులముల వెండిని, ఏబది తులముల బంగారు కమ్మిని చూచి ఎంతో ఆశతో వాటిని పొందాలని ఆశించాడు. వాటిని చూసిన ఆకాను దేవుని మాటలను నిర్లక్ష్యపెట్టి తన ఆశను తీర్చుకున్నాడు. అతడు వాటిని తీసుకుని తన గుడారము మధ్య గుంట త్రవ్వి అందులో దాచి పెట్టుకున్నాడు. ఎంతో రహస్యంగా తాను ఆ

పనిని చేశాడు గనుక ఎవరికీ తెలియదు అని ధైర్యంగా ఉన్నాడు. కాని దేవుడు ప్రతి క్షణం ప్రతి ఒక్కరిని చూస్తున్నాడు అనే విషయం మరచిపోయాడు. దేవుడు ఆకాను చేసిన పనులన్నింటిని చూచాడు. దేవుడు తాను చెప్పిన విధముగానే ఆకాను చేసిన పనిని బట్టి ఆగ్రహంతో ఇశ్రాయేలీయులందరిని శిక్షించ బోతున్నాడు.

**హాయి వారి చేతిలో ఓడిపోవుట**: యెరికోను జయించిన తరువాత దగ్గరలోనే హాయి అనే చిన్న పట్టణం ఉంది. హాయి పట్టణము గురించిన వివరాలు తెలుసుకొనుటకు యెహోషువ వేగుల వారిని పంపించాడు.

వారు వెళ్లి హాయి పట్టణమును వేగు చూచి యెహోషువతో - "జనులందరిని వెళ్ళనీయకుము రెండు లేక మూడు వేల మంది వెళ్లి హాయిని పట్టు కొనవచ్చును. జనులందరు ప్రయాసపడి అక్కడికి వెళ్లనేల? హాయి వారు కొద్దిగానున్నారు కదా" అని చెప్పారు. అప్పుడు యెహోషువ 3000 మందిని హాయి పట్టణము మీదికి పంపాడు, కాని ఇశ్రాయేలీయులు హాయి వారి ఎదుట నిలువలేక పారిపోయారు. వారు ఇశ్రాయేలీయులలో 36 మందిని చంపివేశారు.షెబారీము వరకు ఇశ్రాయేలీయులను తరిమికొట్టారు. ఈ వార్త విని యెహోషువ, జనులు ఎంతో దుఃఖించారు. యెరికో వంటి పెద్ద పట్టణముపై విజయాన్ని సాధించిన తరువాత, హాయి వంటి చిన్న పట్టణపు వారి చేతిలో ఓడిపోవడం వారికి ఎంతో భయాన్ని పుట్టించింది. ప్రభువు తమ సేనలతో రావడం మానుకున్నాడేమో అని సందేహించారు. యెహోషువ, ఇశ్రాయేలీయుల పెద్దలతో కలిసి తన బట్టలు చింపుకొని, దేవుని మందసము ఎదుట నేలమీద ముఖములు మోపుకొని దేవునికి ప్రార్థించాడు. ఇశ్రాయేలీయులు ఎందుకు ఓడిపోయారో తెలియజేయునట్లు ప్రభువుకు ప్రార్థించాడు. యుద్ధములో ఓడిపోయినందువలన దేవుని ఘనమైన నామమునకు అవమానము కలుగుతుంది కదా అని దేవుని వేడుకున్నాడు. కనానీయులు, ఆ దేశ నివాసులందరు వారు ఓడిపోయిన వార్త విని, చుట్టుకుని ఇశ్రాయేలీయుల పేరు భూమి మీద ఉండకుండా తుడిచి వేస్తారు అని దేవునికి విన్నవించాడు.

అప్పుడు ప్రభువు యెహోషువ తో - "లెమ్ము, నీ వేల ఇక్కడ ముఖము నేల మోపికొందువు? ఇశ్రాయేలీయులు పాపము చేసి ఉన్నారు. నేను వారితో చేసిన నిబంధనను వారు మీరియున్నారు. శపితమైన దాని కొంత తీసుకుని, దొంగిలి బొంకి తమ సామాను లో దాని ఉంచుకొని ఉన్నారు. కాబట్టి ఇశ్రాయేలీయులు శాపగ్రస్తులై తమ శత్రువుల యెదుట నిలువలేక వెనుకకు తిరిగిరి. శాపగ్రస్తులైన వారు మీ మధ్యనుండకుండా మీరు వారిని నిర్మూలము చేసితేనే తప్ప నేను మీకు తోడైయుండను" అని చెప్పాడు.

**ఆకాను పట్టుబడుట**: మరుసటి దినము ఉదయము గోత్రముల వరుసను బట్టి ఇశ్రాయేలీయులు కూడుకున్నారు. వారు 12 గోత్రముల ప్రకారము వరుసగా నిలువబడ్డారు. అప్పుడు యూదా గోత్రము పట్టబడింది. యూదా గోత్రములో జెరహీయుల వంశము, జెరహీయుల వంశములో జబ్ది పట్టబడ్డాడు. చివరగా జబ్ది మనుమడు కర్మీ కుమారుడైన ఆకాను పట్టబడ్డాడు. ఇశ్రాయేలీయులందరు ఆకానును చూస్తున్నారు. ఆకాను తన పేరు రాకుండా ఉండాలి అని ఆశ పడి ఉండవచ్చు. పట్టబడిన తర్వాత ఎంతగానో భయపడి ఉంటాడు. యెహోషువ ఆకానును పిలిచి అతనితో - "నా కుమారుడా, నీవు చేసిన దానిని మరుగు చేయక నాకు తెలుపుమని నిన్ను వేడుకొనుచున్నాను" అని చెప్పాడు. అప్పుడు ఆకాను యెహోషువతో - "ఇశ్రాయేలీయుల దేవుడైన ప్రభువుకు విరోధముగా నేను పాపము చేసినది నిజము. దోపుడు సొమ్ములో ఒక మంచి షీనారు పై వస్త్రమును, రెండు వందల తులముల వెండిని, ఏబది తులముల ఎత్తుగల ఒక బంగారు కమ్మిని నేను చూచి వాటిని ఆశించి తీసికొంటిని. అదిగో నా డేరా మధ్య అవి భూమిలో దాచబడి ఉన్నవి" అని ఒప్పుకున్నాడు.

**ఆకాను శిక్షించబడుట**: యెహోషువ మనుష్యులను పంపి ఆకాను గుడారములో నుండి ఆ వస్తువులను తెప్పించాడు. వారు ఆ వస్తువులను తీసుకుని యెహోషువ యొద్దకును ఇశ్రాయేలీయుల యొద్దకును తెచ్చి ప్రభువు సన్నిధిలో ఉంచారు.

ఆకాను చూపిన అవిధేయత ను బట్టి ప్రభువు తో కోపముతో నిండి పోయాడు. అప్పుడు ఇశ్రాయేలీయులు ఆకాను ను ఆ వస్తువులను, అతని కుమార్తెలను, కుమారులను, ఎద్దులను, గాడిదలను మందను డేరాను సమస్తమును తీసుకొని ఆకోరు లోయ అనే ప్రాంతమునకు తీసుకొని వచ్చారు. ఆకాను చేసిన పనిని అతని కుటుంబపు వారు కూడా అంగీకరించి ఉండవచ్చు. అందువలన వారు కూడా నశించ వలసి వచ్చింది. అప్పుడు ఇశ్రాయేలీయులందరు వారిని రాళ్లతో కొట్టి చంపారు. ఆకాను ఉద్దేశపూర్వకంగా దేవునికి అవిధేయత చూపినందువలన తన కుటుంబంతో కూడా మరణించ వలసి వచ్చింది.

ఆకాను చనిపోయిన తరువాత ప్రభువు తిరిగి యెహోషువతో - “భయపడకుము జడియకుము, యుద్ధ సన్నద్ధులైన వారినందరిని తోడుకొని హాయి మీదికి పొమ్ము. నేను హాయి రాజును అతని జనులను అతని పట్టణమును అతని దేశ-మును నీ చేతికి అప్పగించు చున్నాను” అని చెప్పాడు. వారు తిరిగి హాయి మీదకు వెళ్లి దానిని జయించి పట్టుకున్నారు. దేవుడు వారికి గొప్ప విజయము కలుగ జేశాడు. అది చూచిన తరువాత దేవుని మాటలు వినుట ఎంత ముఖ్యము అనేది యెహోషువ, ఇశ్రాయేలీయులు గ్రహించ గలిగారు.


**సందేశము**: ఆకాను అవిధేయుడై యెరికో పట్టణములోని వస్తువులు దొంగిలించాడు.

తాను చేసిన పనిని ఎవరూ చూడలేదు అని తలంచాడు. ఎంత జ్ఞానము లేని వాడు! కాని దేవుడు నిరంతరము చూస్తున్నాడు అని మరచి పోయాడు. ఆకాను దొంగిలించే సమయములో కూడా దేవుడు గమనిస్తున్నాడు. ఆకాను తన గుడారములో వాటిని దాచిపెట్టినప్పుడు కూడా దేవుడు చూశాడు. ఆకాను చేసిన పాపమును బట్టి దేవుడు అతనిని శిక్షించాడు.


**అన్వయింపు**: ఈ సంఘటనను తెలుసుకొనిన తరువాత దొంగిలించుట పాపము అని మనము గుర్తించాలి. దేవుని పది ఆజ్ఞలలో “దొంగిలకూడదు” అనేది కూడా ఒక ఆజ్ఞ. మీరు ఎప్పుడైనా వేరే వాళ్ళ వస్తువులను తీసికొనడానికి ప్రయత్నించారా? అలా చేస్తూ మమ్మల్ని ఎవరూ చూడటం లేదు గనుక ఫరవాలేదు అని అనుకుంటున్నారా? ఎవరూ చూడకపోయినా దేవుడు చూస్తున్నాడు అనే విషయాన్ని మరచిపోకండి. మన పనులు మాత్రమే కాదు మన మనస్సు లోని ఆలోచనలు కూడా ఆయనకు తెలుసు. దేవుడు మనము చేసిన పనులను కొంతకాలం తరువాత మరచిపోతాడు అని అనుకుంటున్నారా? కాని ఆయన యెదుట మన కార్యములు ఎంతో స్పష్టంగా కనిపిస్తుంటాయి. మనము వాటిని చేయలేదు అని చెప్పడానికి వీలు పడదు. మనము చేసిన పాపములన్నింటికి ఒక దినము దేవునికి లెక్క అప్పగించా-లి. మన పాపముల కొరకు పశ్చాత్తాపముతో దేవుని క్షమాపణను అడగకపోతే ఆయన మనలను తప్పక శిక్షిస్తాడు. ప్రభువైన యేసు మన పాపములను కడిగి వేయగలడు. ఆయన సన్నిధిలో ప్రార్థించి మన పాపములన్నింటిని అంగీ-కరించాలి. మన పాపములను మనము ఒప్పుకొని నట్లయితే ఆయన మనలను క్షమిస్తాడు అని బైబిల్ బోధిస్తుంది (1 యోహాను 1:9). క్రైస్తవులమైన తరువాత యేసును వెంబడించుట కు కావలసిన శక్తిని ఆయనే మనకు అనుగ్రహిస్తాడు. అప్పుడు మనము సంపూర్ణ విధేయతతో ఆయనను వెంబడించ గలుగుతాము.


**కంఠతవాక్యము**: ప్రభువు కన్నులు ప్రతి స్థలము మీద నుండును. చెడ్డవారిని మంచి వారిని అవి చూచుచుండును. (సామెతలు 15:3)

# ఆకాను పాపము



# ఆకాను పాపము



# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| శ | య | ఘ | య | త | ఋ | శ | ఆ | కా | ను | భ | ర | ఏ | ఏ | ప |
| జె | ర | హీ | యు | లు | ఛ | | క | నా | నీ | యు | లు | ఘ | ర | య |
| భ | ఛ | | యె | ర | త | జె | ఘ | ప | ప | భి | హో | శ | భ | ఋ |
| ఘ | ర | జ | హో | శ | ఢ | ర | బే | తా | వె | ను | యి | శ | ఋ | ఢ |
| త | ర | బ్ధి | షు | త | య | హు | ర | ప | భి | తు | త | శ | త | త |
| ఆ | భి | భి | వ | శ | ఏ | భి | శ | ఘ | భ | ల | శ | ర | ఢ | భి |
| కో | ఆ | శ | య | ర | బే | తే | లు | ఛ | ప | ము | ఆ | శ | ర | ఘ |
| రు | త | | ర | షే | బా | రీ | ము | త | భ | లు | త | శ | ఛ | త |
| లో | ఆ | క | ఆ | ఆ | భ | ర | ప | ఛ | త | ఢ | శ | ఘ | ఋ | ఋ |
| య | ఆ | ర్మీ | ఏ | ఢ | త | భి | అ | మో | రీ | యు | లు | ఛ | ఏ | ఘ |
| ఆ | ప | ర | శ | ర | త | ఏ | ఛ | భి | యో | ర్దా | ను | ఢ | శ | త |
| భ | యె | రి | కో | ఢ | ఏ | ఢ | ర | ఘ | ర | ఋ | భి | శ | ఏ | శ |
| శ | భి | ఛ | ఘ | శ | త | యూ | దా | య | ర | భ | త | క | ఘ | ఢ |
| ఘ | ఋ | ర | ఆ | య | భ | త | ఆ | ఋ | ఋ | త | ప | మ్మి | భ | త |
| శ | భ | భి | ఢ | ఘ | ప | ఢ | ప | భి | ఘ | ర | ఏ | త | త | ఢ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. ఆకాను
2. కర్మీ
3. జబ్ధి
4. జెరహు
5. యూదా
6. యెహోషువ
7. యెరికో
8. హాయి
9. బేతావెను
10. బేతేలు
11. షేబారీము
12. యోర్దాను
13. అమోరీయులు
14. కనానీయులు
15. జెరహీయులు
16. తులములు
17. కమ్మి
18. ఆకోరులోయ